1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | నవంబర్ 18, 2024 | www.navatelangana.com

విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

- ఏఈ సంతోష్



నవతెలంగాణ-నవాబ్‌పేట

మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ లు అయిన పోమాల్ సబ్ స్టేషన్ పరిధిలో పోమాల్ ఫీడర్, ఇప్పటూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కారూరు ఫీడర్ ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 01గంట వరకు అలాగే పోమాల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పుట్టొనిపల్లి ఫీడర్ ,కార్కొండ సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న రుద్రారం ఫీడర్ 02గంటల నుండి 06గంటల వరకు నవాబుపేట్ సబ్టేషన్ లోని కొండపూర్ ఫీడర్ ఉదయం 09గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కరెంట్ నిలిపి వేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- మహమ్మదాబాద్



ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగాయపల్లిలో పిఎసిఎస్సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారుల చేతిలో మోసపోకూడదు అని తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రలోనే విక్రయించాలన్నారు.కార్యక్రమంలో మాని టరింగ్ ఆఫీసర్ వీరభద్రయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కే.ఎమ్ నారాయణ, మాజీ సర్పంచ్ నీలేష్,డీలర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాకీ కాఠిన్యం మాటున కారుణ్యం

- మఫ్టీలో ఉన్న ఏఎస్ఐ
- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ల ఔదార్యం





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పోలీసులు అంటేనే కఠినంగా ఉంటారని అందరికీ తెలుసు కానీ ప్రజలకు పరీక్ష సమయాలలో ఇబ్బంది వచ్చినప్పుడు మానవత్వం చాటుతారని. ఆదివారం జరుగుతున్న గ్రూప్-3 పరీక్షలలో జిల్లా కేంద్రం లో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో పరీక్ష రాసెందుకు వచ్చిన ఓ విద్యార్థిని పరీక్ష సమయానికి కొన్ని క్షణాలు మాత్రమే ఉండటం తో పరుగులు పెడుతూ కేంద్రం సమీపం లో చేరుకొని ..శక్తి లేక నీరసంతో కేంద్రానికి పది అడుగుల దూరంలో కింద పడబోతుండగా.. ఆపన్న హస్తం లా ముఫ్తిలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ ఏఐఎస్ఐ వెంకట్రములు ఆమెను కిందపడకుండా మెరుపువేగంతో కాపాడారు. మరోవైపు పరీక్ష కేంద్ర గేట్లు మూసివేస్తుడం తో ఆమెను కేంద్రం లో పంపించి మహిళా పోలీస్ లతో మంచినీటిని అందించారు.అభ్యర్థిని కూడా ఒక పరీక్ష కేంద్రానికి బదులు ఇంకో పరీక్షా కేంద్రానికి వచ్చి టెన్షన్ పడుతుంటే అది గమనించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్పించారు.

కులాంతర వివాహం చేసుకున్న వారికి ఐదు లక్షలు ఇవ్వాలి : కేవీపీఎస్



జడ్చర్ల : తెలంగాణ రాష్ట్రంలో కులా ంతరవాహం చేసుకున్న వారికి ఐదు లక్షల వరకు ఇవ్వాలని కేవీ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయులు ఎం .కురుమయ్య, జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అన్నారు.జడ్చర్ల మండలం కేవీపీఎస్ జనరల్ బాడీ సమా వేశం నాగరాజు అధ్యక్షతన అంబేద్కర్ కళాభవన్‌లో జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ జడ్చర్ల మండలం పోలే పల్లి దగ్గర ఏర్పాటుచేసిన లిడ్ క్యాప్ వెంటనే ప్రారంభించి చర్మకార్లకు పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేడి క్యాప్ కు 15 సంవత్సరాల క్రితం 12 మంది దళితులు భూములు ఇచ్చారు,భూములు ఇచ్చిన దళితులకు నేటికి నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. వారికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమా ండ్ చేశారు. జిల్లాలోని చర్మకారులందరికీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా, నిజమైన పేదలైన దళితులకు ఇల్లు ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కులాంతరవాహం చేసుకున్న వారికి ఐదు లక్షల వరకు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ మాట్లాడుతూ జడ్చర్ల మండలంలో,దళితులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొన్న సమస్యలపై కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం గా ఐక్య కారణాలు విచారణ ఉద్యమాలు నిర్వహించాలని ఆయన కోరారు. సమాజంలో అట్టడుగు వర్గాలైన దళితులు నేటికి కుల వివక్షత అంటరానితనానికి గురి అవుతున్నారని, అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఆరు మండలాల్లో కమ్యూనిటీ హాల్స్ శాంక్షన్ అయినా భూమి లేదని కారణంతో వాటి నిర్మాణం చేపట్టడం లేదని ఆయన అన్నారు. మండల కేంద్రంలో కమిటీ హాల్లో నిర్మాణం చేస్తే దళితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగరాజు నాయ కులు రమేష్, పవన్, ఆంజనేయులు, బాల్ చెన్నయ్య, రామ చంద్రయ్య, మల్లేష్, మన్యం, శంకర్ తదితరులు పాల్గొన్నారు

మండల నూతన కమిటీని ఎన్నిక

కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, మండల నూతన కమిటీని ప్రకటించింది.మండల అధ్యక్షులుగా శంకర్, కార్యదర్శిగా నాగరాజును, మొత్తం 12 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలో కుత్నేపల్లి గ్రామ పంచాయతీలోని బోడగుట్ట తండా కు చెందిన అంగోత్ మల్లేష్ కూతురు లక్ష్మీ వివాహానికి,కుచ్చర్కల్ గ్రామానికి చెందిన కీ॰శే. లింగంపల్లి సతీష్ కూతురు వైష్ణవి వివాహానికి 10వేల ఆర్థిక సహాయం అందించిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్యనాయక్, లక్ష్మణ్ నాయక్, మోహన్ దాస్, నరేందర్, రాంసింగ్, విజ్జు, శ్రీధర్, శ్రీనివాస్, వినోద్, సంతోష్, అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, నర్సింహులు, మాజీ సర్పంచ్ గిరి, చెన్నయ్య రవి, రాఘవేందర్, సందీప్, బాలు, నరేంద్ర,సంగీత్, నరేష్, అంజి,భారస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పండుమిర్చికి కొమ్మెండు తెగులు

- అధిక వర్షాలతో మిర్చి రైతులు విలవిల
- కొమ్మెండు తెగులుతో ఉక్కిరి బిక్కిరి
- మిర్చి సాగుకు బూడిద తెగులు
- ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో 1,20వేల మిర్చి సాగు
- దిగుబడి భారీగా తగ్గే అవకాశం

మిర్చి విత్తనాలను రూ.1000 లు పెట్టి ఖరీదు చేశారు.విత్తనం వేయకముందు దుక్కి పనులు మొదలుకొని నారుమల్లు నాట్లు కలుపుగూల్లు తదితర వాటిని కలుపుకొని ఎకరాకు రూ లక్ష 20 వేలకు పైగా ఖర్చు పెట్టారు. మొదటి క్రాప్ దశలో మిర్చి ఉండగా కమ్మేండు తెగులు బూడిద వైరస్ వల్ల మిర్చి దిగుబడి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఉమ్మడి జిల్లాలో 1,20వేల ఎకరాలలో మిర్చి సాగు చేశారు.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలో నే 30 వేల ఎకరాలు మిర్చి సాగు చేసినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు. బ్యాక్టీరియా తో బూడిద తెగులు కొమ్మెండు తెగులు సోకడం వల్ల దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ సాగుకు రబి మధ్య మిర్చి పంటను సాగు చేస్తారు. ఈ పంట ఆహార పంటనే గాక కమర్షియల్ పంటగా సాగుచేసి రైతులు అత్యధికంగా లాభాలు పొందుతారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు మిర్చి విత్తనాలను మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తులం మిర్చి విత్తనాలు కొనుగోలు చేయడానికి వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంది. తులం విత్తనాలు రెండు గుంటలకే సరిపోతుంది. ఎకరా మొత్తానికి 20 తులాల అవసరం. అయితే విత్తనాలకే 20వేల ఖర్చు చేయాల్సింది. విత్తనాలతో పాటు ఎరువులు పొలం పనులు కూలీలకు పిచికారి మందులకు అయ్యే ఖర్చు మొత్తం కలిపి ఎకరాకు లక్ష ఇరవై వేలకు పైగా ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చు చేసి సాగుచేసిన మిర్చి పంటకు తెగుళ్ల బెడద విపరీతంగా ఉంది. ముఖ్యంగా కొమ్మెండు తెగులు మిర్చి రైతులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కోన మండలు మాడిపోతాయి. కాయలు పూత నీలమట్టమవుతుంది. దీనికి తోడు మిర్చి పంటకు బూడిద తెగులు బజానిక కాయ కుళ్ళు తెగులు పట్టిపీడిస్తున్నాయి. ఆశాజనకంగా దిగుబడి వస్తే ఎకరాకు 30 కింటల్లా మిర్చి రావాలి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఎకరాకు 10 క్వింటాళ్ళకు మించి వచ్చే అవకాశాలు లేవు.

నాగర్ కర్నూల్ జిల్లాలో 35 వేల ఎకరాలు గద్వాల జిల్లాలో 28 వేల ఎకరాలు వనపర్తి జిల్లాలో 20వేల ఎకరాలు మహబూబ్‌నగర్ జిల్లాలో 22 వేల ఎకరాలు, నారాయణపేట జిల్లాలో 15 వేల ఎకరాలలో మిర్చి పంటలు సాగు చేశారు. అత్యధికంగా నల్ల భూములు ఎర్ర భూములు నీటి సౌకర్యం ఉన్నచోట మిర్చి పంటను సాగు చేస్తారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వరి, పత్తి ,వేరుశెనగ, తర్వాత అధికంగా సాగు చేసే వాణిజ్య ఆహారపంటైన మిర్చి సాగు తెగుళ్లతో విలవిలలాడుతుంది.తాడూరు మండలం అదే గ్రామానికి చెందిన రాములు యాదవ్ తనకున్న రెండు ఎకరాలలో మిర్చి సాగు చేశారు. ఆకు ముడత కొమ్మెండు తెగుళ్ల వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నారు. నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల పరిధిలోని లక్ష్మయ్య సాగుచేసిన మిర్చి పంట బూడిద కాయ ఎండు తెగులు వల్ల మిర్చి పంట పూర్తిగా దెబ్బతిన్నది.ఐదు కింటల దిగుబడి కూడా వచ్చే అవకాశాలు లేవు.రాష్ట్ర ప్రభుత్వం మిర్చి సాగుపై వస్తున్న తెగులను గుర్తించి రైతులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.





కనీసం మద్దతు ధర పెంచాలి



పత్తితోపాటు మిర్చి వరి పంట తెగుళ్ల బారిన పడుతోంది. దీంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదు. జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి కనీస మద్దతు ధర పెంచాలి. విత్తనాలతో పాటు ఎరువులు ఇతర యాంత్రిక వసతులు కల్పించి రైతులు ఆదుకోవాలి.

ఆంజనేయులు, రైతు,ఇంద్రకల్

నాణ్యమైన విత్తనం ఎంచుకోవాలి



రైతులు విత్తిన ఎంపికలోనే సగం విజయం సాధించినట్లు. వారు ఎంచుకున్న విత్తనం నాణ్యమైనది.అయితే తెగుళ్లను ఎదుర్కోగలదు. ముఖ్యంగా అధిక దిగుబడులు వస్తాయి. అవగాహన లేక కొంతమంది రైతులు తక్కువ ధరకు వస్తున్నాయని విత్తనాలు కొనడం సరి కాదు.ఆలాగని అధిక ధరకు కొనడం కూడా సరికాదు. క్రాప్ వెల్ జీనేక్స్ టిహెచ్ఎస్ ధరణి వంటి విత్తనాలు వాడి అధిక దిగుబడుల పొందాలి.అధికారులు నిపుణులైన కంపెనీ యజమానులు ఫర్టిలైజర్ నిర్వాహకుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలి.

బాలరాజు, మహాలక్ష్మి ఫర్టిలైజర్స్, నాగర్ కర్నూల్

జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించాలి



రాష్ట్ర ప్రభుత్వం విత్తనాల సరఫరా లో పూర్తిగా విఫలమయింది. అధికారులు రైతులకు సూచిస్తున్న విత్తనాలు కొని నష్టపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ముఖ్యంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మిర్చి పత్తి, వరి విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేసి ఆదుకోవాలి. నాణ్యమైన విత్తనాలు కావని తేలతే ప్రభుత్వమే నష్టహారం చెల్లించాలి.

ఏ శ్రీనివాసులు,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

ప్రశాంతంగా గ్రూప్ -3 పరీక్షలు

- పరీక్ష కేంద్రాల ను కలెక్టర్ తనిఖీ





నవ తెలంగాణ మహబూబ్ నగర్

టీఎస్పీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని జయప్రకాష్ నారాయణ్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్,ఆల్ మదీనా కాలేజి,పాలమూరు యూనివర్శిటీ,ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల్లో 19465 అభ్యర్థులకు గాను అభ్యర్థులు పరీక్షకు 10646 మంది హాజరయ్యారని, 8819 మంది అభ్యర్థులు గైర్హాజర్ అయ్యారని కలెక్టర్ తెలిపారు.

గ్రూప్-3 పరీక్షల సందర్భంగా బందోబస్తు

గ్రూప్3 పరీక్షా కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ డి జానకి పరిశీలించారు.ఆదివారం జిల్లాలో గ్రూప్-3 పరీక్షల సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు, విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు భద్రతపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు గ్రూప్ 3 పరీక్షా కేంద్రం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలను అడిషనల్ ఎస్పీ రాములుతో కలసి పరిశీలించారు.

ఆదివారం సంతలో అన్నధానం

నవతెలంగాణ నవాబ్ పేట

నవాబుపేట మండల కేంద్రానికి సంతకు(అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జేకేట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. దీపావళి పండుగ సందర్భంగా లడ్డు భోజనంతో విజయవంతంగా ముగిసిందని జేకే ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహ చారి సుధాకర్ చారి తెలిపారు.మండల కేంద్రములోని పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో జేకే కుటుంబ డైరెక్టర్స్ ,మండల కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మమండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుట్టి ఆంజనేయులు, మండల కాంగ్రెస్ యువనాయకుడు తీగలపల్లి ఆశన్న,జోగు చందు, దేవరకొండ రఘు పాల్గొన్నారు.



న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- ఐఏల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం అయ్యాయని ఐఏల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ యూనియన్ మహాసభలు జిల్లా అధ్యక్షులు పరమేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నా కూడా నేటికీ వారి రక్షణ చట్టం తీసుకురావడంలో పాలకవర్గాలు వెనుకంజ వేస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. దేశ స్వాతంత్ర పోరాట కాలం నుంచి మొన్న జరిగిన తెలంగాణ పోరాటంలో కూడా న్యాయవాదుల పాత్ర అమోఘమైనదన్నారు. కానీ వారిపై జరుగుతున్న దాడులకు రక్షణ లేకుండా పోయిందని వారు వాపోయారనారు. నేటికి న్యాయవాదులు తమ వృత్తిని నిర్వహిస్తూనే సామాజిక అంశాల పట్ల వారి కృషి అమోఘమైనదని వారన్నారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు వెనుకంజ వేస్తున్నారని వారు అన్నారు, సెక్షన్ 41 సీఆర్పీసీ ని తక్షణ ఎత్తేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, దీంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారని వారన్నారు, జూనియర్ న్యాయవాదులకు 5000 రూపాయలు ప్రతినెల ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్త్ డెత్, బెనిఫిట్ స్కీమ్స్ ను 20 లక్షల పెంచాలని వారు డిమాండ్ చేశారు, ప్రతి జిల్లాలో ఇండ్లు లేని న్యాయవాదులకు ఇండ్లు కేటాయించే టట్లు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు హైదరాబాద్ లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని వారన్నారు. రాష్ట్రంలో జిల్లా కోర్ట్ కు నూతన భవనాలను తక్షణ నిర్మించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.న్యాయవాదుల వృత్తి రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఐఏఎల్ సంఘం ప్రజాస్వామిక వాదులతో ఏర్పడిన సంఘమని స్థాపించిన వారిలో జస్టిస్ కృష్ణ అయ్యర్, జస్టిస్ పిఎన్ భగవతి, జస్టిస్ డిఎన్ దేశాయ్, జస్టిస్ చిన్నపరెడ్డి సి పద్మనాభరెడ్డి ముఖ్యులు, వారి ఆశయ సాధనలో ఐఏఎల్ సంఘాన్ని బలపరితం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తులో పాల్గొన్న న్యాయవాదులను ఉద్దేశించి వారు అన్నారు .మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు తమ వృత్తి పట్ల నిబద్ధ తతో ఉండి వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో విల్సన్,బి.రాము, దత్తాత్రేయ, రమేష్, ఆర్ఆర్ మన్యం, శేఖరయ్య, జేసీ కుర్మయ్య నిరంజన్, సలీం, వెంకట్రావు, జగదీష్, రాజు, చేతను, ఎస్ వి మహేష్, నరసింహ, రామకృష్ణ గౌడ్, ఉబేద్, సజ్జత్ అమేద్, వేణుగోపాల్ గౌడ్, శివరాం తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



వారసత్వంగా భూకబ్జాకు కుట్ర

- వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేసేందుకు వస్తున్నారు.
- హద్దు రాళ్ళు పాతుకునేందుకు వెళ్తే దాడులకు పాల్పడుతున్నారు



నవ తెలంగాణ - నవాబుపేట

నవాబుపేట మండల పరిధిలోని చౌడూర్ గ్రామంలో లో సర్వే నంబర్.340,341 లో ఉన్న 12.17 గుంటల భూమి తమకు వారసత్వంగా వచ్చిందని యజమాని సుంకరి విద్యావతి కుమారుడు చంద్రశేఖర్ తెలిపారు. ఈ భూమిని మేమే వ్యవసాయం చేస్తున్నామని కొందరు కబ్జా చేసేందుకు వస్తున్నారని అన్నారు.తమ పొలం కబ్జాకు గరువుతందనే ముందస్తుగా మా గ్రామానికి చెందిన గోపాల్ యాదవ్, అమరేష్ లకు అప్ప జెప్పామని అన్నారు.తమ పొలంలో ఉన్న పాత కడీలు ఇంతకుముందు ఉన్నవి కాబట్టి మేము ఇప్పుడు కొత్త కడీలు నాటాము మాకు ఉన్న ఈ రెండు సర్వే నెంబర్లు ఎంతైతే మాకు భూమి ఉందో అంత భూమికి మేము ఖడీలు పాతుకున్నాము. మేము హైదరాబాద్ లో ఉంటాము మాకు ఏ పార్టీకి సంబంధం లేదు మాకు ఈ భూమి వారసత్వంగా 1954 నుండి ఇప్పటివరకు మాకే ఉంది,మా భూమికి మేమే ఖడీలు నాటించుకుంటున్నాము ఈ విషయం ఇలా ఉండగా కొత్త కడీలను వేసుకు నేందుకు వెళ్ళగా కొందరూ కబ్జా కోసం యత్ని స్తున్నారని తెలిపారు. ఇబ్బందులకు గురి చేస్తు న్నారు. వారిపై నవాబ్ పేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు కూడా ఇచ్చామని తెలిపారు.కబ్జా చేయ డానికి వస్తున్న వాళ్లకు సర్వేనెంబర్ 340, 341సర్వే నెంబరులలో వాళ్లకు భూమి లేదు కాబట్టి వాళ్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని తెలిపారు.గతంలో ఈ సర్వే నంబర్ లలో మూడు సార్లు సర్వే అధికారులు సర్వే చేసి తమకు హద్దులు చూపిం చారని పేర్కొన్నారు. తమ భూమిని దౌర్జన్యం చేసి లాక్కుని మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే సర్వే నంబర్ లలో పట్టా లేకుండా కబ్జా చేసుకున్న వారిని ఏమనకుండా పట్టా ఉన్న తమపై దౌర్జన్యం చేసి భూమిని లాక్కునే ప్రయత్నంలో కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు.

ఆ భూమి రక్షణ కోసమే తమకు అప్పగించారు





ఈ భూమి యజమాని చంద్రశేఖర్ తండ్రి మాకు గత కొన్ని సంవత్సరాలుగా అప్పజెప్పి హద్దులు చూపించి పంటకు ,భూమికి రక్షణ కోసం ఉండాలని చెప్పారు ఆ నాటి నుండి నేటి వరకు తామే భూమిలోకి ఎవరూ రాకుండా చూసుకుంటున్నామని చౌడూర్ గ్రామస్తులు గోపాల్ యాదవ్,అమరేష్ తెలిపారు.ఈ భూమి వారిదే అని భూమి యజమానులు గత డెబ్బై ఏళ్లుగా వారే పొజిషన్లో ఉన్నారని కొందరు పెద్దలు కూడా తమతో చెప్పారని తెలిపారు.

గోపాల్ యాదవ్, అమరేష్ , గ్రామస్తులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం నవంబర్ 18, 2024 www.navatelangana.com

సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించాలి



• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెబ్బేరు

సీఎంఆర్ బియ్యం ఎఫ్‌సీఐకి సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆదివారం అయన పెబ్బేరు మండలంలోని సప్తగిరి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్‌సీఐ కి ఇవ్వాల్సిన బియ్యం త్వరగా ఇచ్చేందుకు మిల్లింగ్ సమయం పెంచాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల నుండి లారీల్లో వస్తున్న వరి ధాన్యం త్వరగా దించుకునే విధం గా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు రంగాపూర్ పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశిలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు.

రోలర్ స్కేటింగ్‌లో ఎస్ఎస్‌జై ప్రతిభ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధి లోని గుమ్మడం గ్రామానికి చెందిన గడ్డం సుధాకర్ కుమారుడు ఎస్ఎస్‌జై హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడి యంలో ఇటీవల యూత్ రోలర్ స్కేటింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువత ఎస్ఎస్‌జైను అభినందించారు.

వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిదికన కొనుగోలు చేయాలి

• సీపీఎం మండల నాయకుడు భీమయ్య



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలో కళ్లల్లో ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని సీపీఎం పానగల్ మండల నాయకులు భీమయ్య డిమాండ్ చేశారు. పాన్గల్ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం వరి కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకుడు భీమయ్య మాట్లాడుతూ ఈ మండలంలో వందల ఎకరాలలో వరి పంటను రైతాంగం సాగు చేశారన్నారు. గత నెల రోజుల నుండి ఈ ఖరీఫ్ సీజన్ లో వేసిన వరి పంట చేతికి వచ్చిందని, ఇంకా వస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను పేరుకు మాత్రమే వారం క్రితం మంత్రి జూపల్లి ప్రారంభించారని తెలిపారు. తేమా, తాలు తదితర సవాలక్ష కారణాలతో నెలలు గడుస్తున్నా వరి వంటలు కొనుగోలు చేయడం లేదన్నారు. వడ్ల రైతులు వర్ణనాతీత సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరికి క్వింటాలుకు 500 బోనాస్ ఇస్తామని చెప్పింది అన్నారు. రాష్ట్రంలో బోనస్ తో సన్న రకం వరిని కొనుగోలు చేస్తున్నారో? లేదో? తెలియడం లేదన్నారు. గందరగోళంలో రైతులు ఉన్నారన్నారు. ఎండిన వరి ధాన్యంకు కొనుగోలు కేంద్రాలు తేమా, తాలు, సమస్యలు అకాల వర్షాలు తదితర సమస్యలతో పాటు రైతులకు అప్పులు యిచ్చిన వారు వీటిని ఆసరాగా చేసుకొని ఉన్న వ్యాపారస్తులు కేవలం క్వింటాలకు 1700 నుండి మద్దతు ధరల లోపే రైతుల వద్ద దోచుకుంటున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండిస్తే చేతికి వచ్చిన వరి పంటను ప్రభుత్వం చిన్న చిన్న కారణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఆలస్యం చేస్తున్న కారణంగా అకాల వర్షాలు పడి ధాన్యం తడిసి పోయిందన్నారు. కొన్ని చోట్ల ధాన్యం భారీ వర్షానికి కొట్టుకుపోయిందన్నారు. ఐదు నెలలు కష్టపడితే చివరికి రైతులకు తీవ్ర నష్టమే మిగిలిందన్నారు. మండల వ్యాప్తంగా వరి ధాన్యం గత రెండు నెలల నుండి ఎక్కడ ఖాళీ భూములు ఉన్న చోట, ఖాళీ రోడ్ల మీద కల్లాలలో ఎక్కడ చూసినా వరి ధాన్యం రాశులతో ఉన్నదన్నారు. కొనుగోలుకు కల్లాలలో సిద్ధంగా ఉన్న సన్న రకం వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. అన్ని రకాల (దొడ్డు) వరికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కల్లాల దగ్గర మంచి నీటి సౌకర్యం కలిగించాలని, టెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. రేపటి నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రైతులను ఐక్యం చేసి కల్లాల దగ్గరనే ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సూర్యవంశం రాము, కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

రేపు కల్వరాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిర నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటకాధికారి కల్వరాల నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే వైద్య శిబిరంలో అన్ని విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొంటారన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చుకోవాలని పేర్కొన్నారు.

24న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

• జనరల్ సెక్రటరీ కరాటే గోపాల్

నవతెలంగాణ-వనపర్తి



వనపర్తి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్, కరాటే అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 24న నిర్వహించనున్నట్లు వనపర్తి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లెపు కరాటే గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో కరాటేకు గుర్తింపు తేవడం కోసమే సమావేశ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు, మహేష్ కుమార్‌గౌడు ఆధ్వర్యంలో కరాటేకు స్పోర్ట్స్‌లో భాగంగా గుర్తించేందుకు ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ సభ్యులు ఒకరు అబ్జర్వర్‌గా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ కరాటే మాస్టర్‌లతో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీలను ఎన్నుకో నున్నట్లు తెలిపారు. కావున స్పోర్ట్స్ అథారిటీ పరిధిలోకి కరాటేను చేర్చాలని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి వనపర్తి జిల్లాలోని కరాటే మాస్టర్లు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం దగ్గర ఉన్న రెయిన్బో పాఠశాలలో నిర్వ హించనున్నామని తెలిపారు. ఇతర సమాచారం కోసం 9490939797 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఇష్టానుసారంగా చెట్ల నిరికివేత

నవతెలంగాణ- వీపనగండ్ల

గత ప్రభుత్వం పచ్చదనం కోసం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా వీపనగండ్ల మండల కేంద్రం నుంచి తూంకుంటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన పెంచిన చెట్లను విద్యుత్ శాఖ అధికారులు నరికి వేశారు. ఐదు సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు వంద లాది మొక్కలు నాటారు. వాటిని వేలది ప్రజాధనం ఖర్చు చేసి సంరక్షించడంతో అవి వృక్షాలుగా మారి బాటసారు లకు నీడనివ్వడంతో పాటు పచ్చదనంతో అహ్లాదాన్ని పంచుతున్నాయి. కాగా గత సంవత్సరం విద్యుత్‌శాఖ అధికారులు వీపనగండ్ల సబ్ స్టేషన్ నుండి తూముకుంట వరకు రోడ్డుపక్కన స్తంభాలు పాతి చెట్ల మీదుగా 11కేవీ వైర్లు తీసుకెళ్లారు. ప్రస్తు తం చెట్లు పెద్దవి కావడంతో వాటి కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ సరఫరాలో నిలిచిపో తుందని ఆశాఖ అధికారు లు సుమారు 150 చెట్లను నరికి వేయించారు. హరితహారంలో నా టేందు కోసం ఒక్క మొక్కకు నర్సరీల్లో పెంచి న నాటి నుంచి వేలది రూపాయలు ఖర్చు చేస్తే విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంగా చెట్లు నరికేసి ప్రజాధనాన్ని నేలపాలు చేశార ని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు తగిలే కొమ్మలను తొలగించకుండా పూర్తి చెట్టునే నరికి వేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కంటే ముం దు మొక్కలను నాటారని వాటిని గమనించి స్తంభాలు పాతి వైర్లు ఏర్పాటు చేస్తే ప్రజాధనం వృధా అయ్యేదికాదంటున్నారు. ముందు చూపు లేకుండా స్తంభాలను ఏర్పాటు చేసిన అధికారులు పచ్చదనాన్ని నాశనం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తరలొచ్చిన జనం

• కొనసాగుతున్న కురుమూర్తి ఉత్సవాలు
• కిక్కిరిసిన జాతర మైదానం
• స్వీట్లు, ఆటవస్తువుల దుకాణాల్లో మహిళలు, చిన్నారుల సందడి



స్వామివారిని దర్శించుకుంటున్న జనం



జాతరకు తరలొస్తున్న జనం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి ఆలయం ఉత్సవాలు కొనసాగుతున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల అనంతరం జాతర వైభవంగా కొనసాగుతున్నది. నెల రోజులపాటు సాగే జాతరకు ఆదివారం సెలవు దినం కావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో జనం తరలొచ్చారు. దీంతో జాతర మైదానం కిటకిటలాడింది. భక్తులు కొనేరులో స్నానాలు ఆచరించి, స్వామివారికి దాసాంగాలు సమర్పించడం ఇక్కడి ఆచారం. స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన ఉద్దాలను(స్వామివారి పాదుకలు)ను దర్శించుకుంటారు. అనంతరం భక్తులు జాతర మైదా నానికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ దుకాణాల్లో కొనుగోళ్లు చేస్తూ సందడి చేశారు. చిన్నపిల్లలు, ఆట వస్తువులు, మిఠాయిలు, మహిళలు ఇంట్లో అలం కరణ వస్తువు లు కొనేందుకు ఆసక్తి కనబరిచారు. జాతరలో వినోదం కోసం ఏర్పాటు చేసిన రంగుల రాట్నం, ఇతర ఆటవస్తువులతో చిన్నారులు ఆడుతూ ఉత్సాహంగా గడిపారు.

కాల్చిన మటన్ సీకుల ప్రత్యేకం


కురుమూర్తి జాతరలో కాల్చిన మటన్ సీకులు ప్రత్యేకం. వీటిని తినేందుకు మాంసం ప్రియులు దుకాణాల వద్ద బారులుతీరుతారు. ప్రత్యేక మైన మసలాను మటన్ ముక్కలకు దట్టించి సీకులకు గుచ్చి నిప్పులపై కాల్చడంతో ఎంతో రుచిగా ఉంటుందని వీటిని తినేందుకే ప్రత్యేకంగా ఈ జాతరకు వస్తుంటామని వివిద ప్రాంతాల నుంచి వచ్చిన జనం తెలిపారు. జాతరలో భక్తులకు ఎలాటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేసింది.



ఉద్దాలను దర్శించుకుంటున్న భక్తులు



మెడికల్ క్యాంప్‌లో వైద్య సిబ్బంది



జాతర మైదానంలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రంగుల రాట్నం, జైంట్‌వీల్



మటన్ సీకులు కొనుగోలు చేస్తున్న జనం

ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

• కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లాలో గ్రూప్ - 3 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, రాజపేట్ గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల, కొత్తకోటలో నివేదిత జూనియర్ కళాశాల. బెస్ట్ గ్రామర్ హై స్కూల్, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరి గిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ గారు తెలిపారు. ఎస్పీతో పాటు వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, కొత్తకోట సీఐ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామి మహా పడిపూజ

• అలరించిన భజన సంకీర్తనలు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని మాస్టర్ మైండ్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి మహా పడిపూజ కార్యక్రమం ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సరోజిని సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు, ఆర్థోపెటిక్ వైద్యులు భరత్ కుమార్‌రెడ్డి మద్దిమడుగు ఆంజనేయ స్వామి మాల ధరించారు. ఈ సందర్భంగా మహా పడిపూజ నిర్వహించారు. హనుమాన్ పీఠాధిపతులు వేదమూర్తులు కేతావత్ జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో కలశపూజ, అభిషేకం, అలంకరణ, మెట్ల పూజ, హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం, పూర్ణాహుతి, ఆంజనేయనామ సంకీర్తనలు భజనలు చేశారు. మాల ధారణ ధరించిన స్వాములు



అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాలధారులు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ విద్యాసంస్థల నిర్వాహకులు లావణ్య రంగారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు గౌని కోదండరామిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తాం

• మున్సిపల్ కమిషనర్ శశిధర్

ఇంటర్వ్యూ

నవతెలంగాణ -ఆత్మకూర్



తమ విధులు సమర్ధ వంతంగా నిర్వహిస్తానని ఆత్మకూరు మున్సిపల్ కమిష నర్ శశిధం నవతెలంగాణతో తెలిపారు.

నవతెలంగాణ: ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎన్ని వార్డులు కలవు?

కమిషనర్: మున్సిపాలిటీ నందు పది వార్డులు కలవు.

నవతెలంగాణ: మున్సిపాలిటీకి నిధులు ఎలా కొనసాగుతున్నాయి?

కమిషనర్: ఇండ్ల పర్మిషన్, ఇంటి పన్నులు, నల్ల పన్నులు వలన నిధులు సమకూరుతున్నాయి.

నవతెలంగాణ: ప్రస్తుత ఇంటిటీ సర్వే ఎలా కొనసాగుతున్నది?

కమిషనర్: ప్రస్తుతం మున్సిపాలిటీ నందు 4,262 కుటుంబాలకు సర్వే కొనసాగుతున్నది.

నవతెలంగాణ: ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణ కొనసాగుతున్నదా?

కమిషనర్: ప్రతిరోజు ప్రధాన రోడ్లు శుభ్రం చేయడం జరుగుతుంది ,అదేవిధంగా ప్రతి మంగళ, శుక్రవారాలలో ఒక్కోవార్డులు పరిశుభ్రత ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

నవతెలంగాణ: పట్టణంలో ప్రధాన రహదారులు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి, ఎప్పుడు పూర్తి చేస్తారు?

కమిషనర్: పిఎఫ్ ఐ డి సి నిధులు రావలసి ఉంది వచ్చిన వెంబడే పూర్తి చేస్తాం.

నవతెలంగాణ: పట్టణంలోని ప్రధాన రహదారులలోని బ్లడ్ లైట్లు ప్రారంభం కాలేదు, ఎప్పుడు ప్రారంభిస్తారు?

కమిషనర్: ఆరు లక్షల నిధులతో త్వరలో లైట్లు ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ:ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి?

కమిషనర్: మున్సిపాలిటీలోని గార్డెన్ లో టి పార్కు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

నవతెలంగాణ: మున్సిపాలిటీలో పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నారా?

కమిషనర్: మున్సిపాలిటీలో రెగ్యులర్ అసిస్టెంట్ ఇంజనీర్ లేకపోవడం వలన పనులు ఆలస్యం అవుతున్నవి, అదే విధంగా ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉన్నది.

పట్టణ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

కమిషనర్: ప్రధానంగా సకాలంలో ఇంటి పన్నులు, నల్ల బిల్లులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరు, అదేవిధంగా ప్లాస్టిక్ వాడకూడదని, హెూటల్లో మంచి ఆహారం ఇవ్వాలని, త్వరలోనే అన్ని హెూటలను తనిఖీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | నవంబర్ 18, 2024 | www.navatelangana.com

నేడు కల్వకుర్తి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ -కల్వకుర్తి

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం కల్వకుర్తి మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11గంటలకు మున్సిపాలిటీ పరిధిలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. 12గంటలకు మండలంలోని మార్చాల గ్రామంలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని ఎమ్మెల్యే వ్యక్తిగత సెక్రటరీ శేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే పర్యటనలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రశాంతంగా కొనసాగిన గ్రూప్-3 పరీక్ష

- పరీక్షకు ఆలస్యంగా రావడంతో 9 మందికి అనుమతి నిరాకరణ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-3 ఉద్యోగ నియామక పరీక్ష ప్రశాంతంగా కొనసాగినట్లు ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ తెలిపారు. మొత్తం 384 మంది అభ్యర్థులకు గాను ఉదయం 277 మంది, మధ్యాహ్నం 285 మంది హాజరయ్యినట్లు తెలిపారు. సోమవారం నిర్వహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిబంధనలు పెట్టడంతో ఆలస్యంగా వచ్చిన 9మంది విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి వెళ్ళేందుకు అనుమతి నిరాకరించడంతో ఆవేదనతో తిరుగు ముఖం పట్టారు.

బాలోత్సవాల జాతర గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఈనెల 19న పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగే బాలోత్సవాల జాతర గోడ పత్రికను ఆదివారం కల్వకుర్తిలో స్థానిక నాయకులు ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ చెన్నయ్య మాట్లాడుతూ బాలోత్సవ జాతర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు పలువు ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మానవయ్య విలువల పై అవగాహన కల్పించడమే కాకుండా మానసిక ఉల్లాసం, సోదర భావం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఇలాంటి వేదికల వల్ల బాల బాలికలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఆయా రంగాలలో ఎదగడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు ఏపీ మల్లయ్య, లక్ష్మణమూర్తి, ఖాదర్ పాషా, వెంకటేశ్వర్లు, చిన్నయ్య, విజయ్ కుమార్, ఎల్లయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆశీర్వాదం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన రెడ్డెమోని చంద్రమ్మ, పెద్ద కృష్ణయ్య కుమారుడు నాగేంద్రం, నందిని వివాహానికి హాజరై నూతన వధూవరులను తాలూకా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగాడాల శ్రీనివాసులు ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన బీనమోని అలివేల, బాలయ్య కుమారుడు అయినా బీనమోని అంజనేయులు, లావణ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెబ్బేటి మల్లికార్జున్ ప్రిన్సిపాల్, జూపల్లి రఘుపతి రావు సింగిల్ విండో డైరెక్టర్, యేసయ్య సీపీఐ రాష్ట్ర నాయకులు, పోట్టినేని గోపాల కృష్ణ నాయుడు, బందని శంకర్ మాజీ ఎంపీటీసీ కుడికిళ్ళ, సంగణమోని శేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీచర్ రాముడు, మద్దిలేటి, తాళ్ళ కృష్ణ, స్వాములు, రాముడు, విజేయుడ, జమ్ములయ్య ఓంగాడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- వధూవరులకు యువ నాయకుల ఆశీర్వాదం



మండల పరిధిలోని మరికల్ పుట్ట రాములు ఆహ్వానం మేరకు పుట్ట రాములు కుమార్తె శివాని వివాహానికి గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు ఇమాన్ గౌడ్, హబీబ్, నక స్వామి, కాజా, రఫీ, చిన్నయ్య, నయీమ్, కావలి శివుడు, పుట్ట రాములు, పుట్ట చిన్నయ్య నిరంజన్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

కారు ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలోని టీఎస్ 08 జేఎఫ్ 0143 నెంబర్ గల కారు అతివేగంగా వెళ్తూ దాబా దగ్గర కుడికిల్ల గ్రామానికి వెళ్తున్న కురువమ్మ అనే మహిళ ఢీకొట్టగా ఆమె అక్కడికి అక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముష్టిపల్లి గ్రామానికి చెందిన కురువమ్మ అత్తగారి ఇల్లైన కుడికిళ్ళకు వెళుతుండగా సోమశిల వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి కురువమ్మను ఢీకొనగా ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన గురించి స్థానిక పోలీసులకు తెలుపగా పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పత్తికి నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

- 30 క్వింటాళ్ల పత్తి దగ్ధం

నవతెలంగాణ – తిమ్మాజిపేట



మండలంలోని మారేపల్లి గ్రామంలో రైతు మల్లయ్య కు చెందిన 30 క్వింటాళ్ల పత్తికి గుర్తు లేని వ్యక్తులు నిప్పంటించారు. తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ పొలంలో పత్తి వేసుకున్నాడు. గత పది రోజులుగా కూలీలను పెట్టి పత్తి తీయించి గ్రామ సమీపంలోని రైతు వేదికలో భద్ర పరుచుకున్నాడు.ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో రైతు వేదికలో మంటలు వస్తున్న విషయాన్ని అటుగా వెళ్తున్న వారు గమనించి రైతుకు సమాచారం ఇచ్చారు. గ్రామస్తులు కొందరు వెళ్లి చూసేసరికి పత్తి కాలి బూడిదయ్యింది. పత్తి విలువ దాదాపు రెండు లక్షల రూపాలయల వరకు ఉంటుందని, తనకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రైతు అధికారులను కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి

- మున్సిపల్ చైర్మన్ సత్యం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్



సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ బోజిరెడ్డితో కలిసి ఆదివారం పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రాధాన్యత క్రమంలో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కడైనా సమస్య నెలకొంటే వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని వివరించారు. ఇప్పటికే పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ సీసీ రోడ్లుగా మారాయని గుర్తు చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని చెప్పారు. ముఖ్యంగా పట్టణంలో అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని వివరించారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం గారు.. కల్వకుర్తి పై కనికరం చూపరా..!

- విద్యాసంస్థలు లేక వలస పోతున్న విద్యార్థులు
- పాలమూరు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయండి
- జాతీయస్థాయి నాయకులను అందించిన ప్రాంతానికి అన్యాయం



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉన్నందున సొంత ప్రాంతంపై కాస్త కనికరం చూపాలని స్థానికులు కోరుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించారు. ఆయన పర్యటనతో కల్వకుర్తి ప్రాంతానికి నిధుల వరద పారుతుందని అందరూ ఎంతగానో ఆశించారు. అయితే ఆయన పర్యటన సందర్భంగా నియోజకవర్గానికి ఆశించిన స్థాయిలో వరాలజల్లు కురవలేదు. మాడుగుల తదితర ప్రాంతాలకు మాత్రమే నిధులు కేటాయించారు కల్వకుర్తి పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల తదితర విద్యాసంస్థలు వస్తాయని ఈ ప్రాంత ప్రజలు ఎంతగానో వశించారు. సీఎం పర్యటన సందర్భంగా అలాంటి హామీ ఏది లభించలేదు.దీంతో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై పెదవి విరిచారు.

- **విద్యాసంస్థలు లేక వలస పోతున్న విద్యార్థులు..**

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎలాంటి ప్రభుత్వ విద్యా సంస్థలు లేకపోవడం వల్ల ఈ నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు వలస వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, మెడికల్ లాంటి కళాశాలలు లేకపోవడం వల్ల విద్యార్థులు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కల్వకుర్తి ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తారని అందరూ ఆశించి నప్పటికీ ఈ విషయంలో ఎలాంటి ప్రకటన వెలువడ లేదు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లక తప్పదు.

- **కల్వకుర్తి, పాలమూరు ఎత్తిపోతల పథకాలపై రైతుల ఆశలు..**

ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై నియోజకవర్గానికి చెందిన రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రారంభమై దాదాపు 40ఏళ్లు కావస్తున్నప్పటికీ ఈ పథకం ఇప్పటికీ పూర్తికాలేదు. ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి త్వరితగతిన పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో సైతం గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ పథకం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తే కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందుతుందని స్థానికులు తెలిపారు.

- **జాతీయస్థాయి నాయకులను అందించినా అభివద్ధిలో వెనుకడిగే..**

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి గెలుపొంది జాతీయ స్థాయిలో అనేకమంది నాయకులు చక్రం తిప్పినప్పటికీ అభివద్ధి విషయంలో మాత్రం కల్వకుర్తి ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డిని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి ఆ తర్వాత ఢిల్లీకి పంపించారు. ఆయనతోపాటు మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్‌ను నందమూరి తారక రామారావుపై గెలిపించి రాష్ట్ర మంత్రిని చేసినప్పటికీ నియోజకవర్గానికి ఆశించిన స్థాయిలో అభివద్ధి ఫలాలు అందలేదనే అభిప్రాయం ఉంది. కల్వకుర్తి ప్రాంతం నుంచి రాజకీయ జీవితం ప్రారంభించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల ఇప్పుడైనా ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందా అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

- **విద్య, వైద్యం, సాగునీరు అందించాలని కోరుతున్న ప్రజలు..**

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని అభివద్ధి పథంలో నడిపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వాస్పత్రులు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదన్నది జగమెరిగిన సత్యం అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాస్పత్రులు, ప్రభుత్వ పాఠశాలలు అభివద్ధి చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తే రైతులు అన్ని రంగాలలో అభివద్ధి చెందే అవకాశం ఉంది ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కల్వకుర్తి ప్రాంత అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మొదటి ప్రాధాన్యత దళితులకు ఇవ్వాలి

- కేవీపీఎస్ మండల కార్యదర్శి బి.రాజు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



ఇందిరమ్మ పథకంలో మొదటి ప్రాధాన్యత దళితులకు ఇవ్వాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి బి.రాజు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో కేవీపీఎస్ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇందిరమ్మ కమిటీలో దళితులకు ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే దళిత బంధు పథకానికి బదులు అంబేద్కర్ అభయ హస్తం అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటికీ ఆ గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాపాలన పైన దృష్టి పెట్టి దళితులు సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేని ఎడల దళితుల్ని సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో సంజీవ్, సాయిమల్లేష్, రాముడు, శివ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్

నవతెలంగాణ -అచ్చంపేట



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగల పట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడన్నారు. ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అయితదని మాదిగలు ఎంతో సంతోషించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదని హెచ్చరించారు. విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ తీసుకున్నా నిర్ణయానికి వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మల్లిఖార్జున్ ఖర్గే, కొప్పుల రాజును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని, రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడని, మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచారం వెంకటేష్, జిల్లా నాయకులు అనిల్, నాయకులు వెంకటేష్, ప్రవీణ్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల కళ్ళలో సంతోషం

నవతెలంగాణ-బిజినేపల్లి

తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కల్లాల్లోకి చేరుతున్నాయి. ఎక్కడిక్కడ కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి సర్కార్ సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ఇచ్చేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగానే శనివారం రైతులకు అందాల్సిన బోనస్ డబ్బులు సుమారు కోటిరూపాయల చెక్కులపై పౌరసరఫరాల శాఖ సంతకాలు చేసింది.

ఈ డబ్బులు 48గంటల్లో రైతుల అకౌంట్‌లో జమ కానున్నాయి. అయితే నవంబర్ 11న శాంపిల్‌గా ఓ రైతు ఖాతాలో క్వింటాల్‌కు రూ.500 బోనస్ చొప్పున మొత్తంగా రూ.30వేలు జమ చేసింది. ఖాతాలో డబ్బులు జమైనట్లుగా సదరు రైతు మొబైల్ కు మెసేజ్ కూడా వచ్చింది.

శనివారం సుమారు కోటి రూపాయలకుపైగా చెక్కులపై సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ సంతకం కూడా చేసింది. అయితే ఈ డబ్బులు రైతుల అకౌంట్లోని 48గంటల్లో జమ కానున్నాయి. రైతుల అకౌంట్‌లోకి జమ అవ్వడంతోనే వారి వారి మొబైల్స్‌కు మెసేజ్‌లు కూడా వస్తాయి. అయితే సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ.500ల చొప్పున రైతులకు బోనస్ ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే బోనస్ చెల్లించేందుకు ఓ ప్రాసెస్ ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. సన్నరకాల వడ్ల కొనుగోలు చేశాక.. అందుకు సంబంధించిన డేటాను ప్రభుత్వానికి చేరిన తర్వాత.. ఒక ప్రాసెస్ ప్రకారం రైతుల అకౌంట్‌లోకి ఎంత డబ్బు చేరాలనే సమాచారం పూర్తిగా సేకరించేందుకు 4 నుంచి 6 రోజుల సమయం పడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం వద్దకు సమాచారం వచ్చిన వెంటనే క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ డబ్బులను విడుదల చేస్తామని ప్రభుత్వం విడుదల చేసిన 48గంటల్లోనే రైతుల అకౌంట్‌లోకి ఆ డబ్బులు జమ అవుతాయని మంత్రి ప్రకటించారు. దాని ప్రకారమే ఈ ఖరీఫ్ సీజన్‌కు గాను నవంబర్ 16న రైతులకు బోనస్ డబ్బులను ప్రభుత్వం రిలీజ్ చేసింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విజయవంతమైన టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్

- నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టీపీటీఎఫ్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు కొంకల చీకిరాల లక్ష్మీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. గత రెండేళ్లుగా టీపీటీఎఫ్ నిర్వహించిన ఉద్యమ కార్యక్రమాలను సమీక్షించుకొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకై భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకై రాబోవు రెండేళ్లకు నూతన కమిటీని ఎన్నుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించారు. గత కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి సీహెచ్.వెంకట్ నివేదికను ప్రవేశ పెట్టారు. నివేదిక ఆమోదం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా చీకిరాల లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సీ.ఎచ్.వెంకట్, ఉపాధ్యక్షులుగా ఎ.ఆంజనేయులు, కొములయ్య, కార్యదర్శిగా ఎం.మల్లిఖార్జున్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ హాజరై కౌన్సిల్ సమావేశాలను ప్రారంభించారు. ప్రభుత్వ విద్యారంగా పటిష్టతకు టీపీటీఎఫ్ రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని ఉపాధ్యాయ సంక్షేమం సామాజిక సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ కృషి చేస్తుందని, ప్రస్తుత ఉపాధ్యాయ ఉద్యోగ లోకం మూడు ప్రధానమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, అన్నిటికంటే జటిలమైన సమస్యగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ఉన్నదని కనీస సామాజిక భద్రతనివ్వని కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్‌తో ఒక్కసారిగా ఉపాధ్యాయ ఉద్యోగ నిజ జీవన వ్యయం పడిపోయి సామాజిక సంక్షోభం ఏర్పడుతున్నదన్నారు.

దశాబ్దాలుగా సర్వీసు రూల్స్ అమలు కాక అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు తదుపరి ప్రమోషన్లు పొందలేక ఒకే క్యాడర్లో పదవి విరమణ పొందుతున్నారని 317 జీవో వల్ల స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికతను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. 2023 జూలై నుంచి నూతన పీఆర్సీని సాధించుకోవాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు తమ కష్టార్జితం నుంచి దాచుకున్న జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, సరెండర్ లీవ్ బిల్స్, సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ సమస్యల సాధనకు ఉపాధ్యాయ లోకం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.





కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

- భరత్‌కు అండగా ఉంటా..
- జక్కుల చిన్న జంగయ్య యాదవ్
- పలువురు దాతల ఆర్థికసాయం

నవతెలంగాణ-వెల్దండ

అపన్న హస్తం కోసం ఎదురుచూపులు.. అనే కథనం నవ తెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైంది. దీనికి స్పందించి పలువురు దాతలు ముందుకొచ్చి వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి భరత్ ఇంటికి వెళ్లి కిడ్నీ సమస్య శస్త్ర చికిత్స నిమిత్తం పలువురు దాతలు భరత్‌కు ఆర్థికసాయం అందజేశారు. వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన, హైదరాబాద్ జియాగూడ కమేలా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ భరత్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చి రూ.51వేల ఆర్థికసాయం తన మిత్రబృందం సభ్యులతో కలిసి కుప్పగండ్ల గ్రామానికి చెందిన మెరుగు అంజి యాదవ్‌తో భరత్‌కు అందజేశారు. అలాగే వెల్దండ సిరి ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు నేకరకంటి శ్రీనివాసులు రూ.8వేలు, వెల్దండ మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య రూ.2,500లతో పాటు పలువురు తమకు తోచిన విధంగా భరత్ ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే విధంగా ఆర్థికసాయం చేసేందుకు ముందుకొచ్చారు.

మైసమ్మ జాతరకు పోటెత్తిన జనం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయన పల్లి గ్రామ శివారులో వెలిసిన నాయన పల్లి మైసమ్మ జాతరకు ఈ ఆదివారం పలు గ్రామాల నుంచే కాక హైదరాబాద్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ అచ్చంపేట వనపర్తి జిల్లాల నుంచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందికొట్కూర్, కర్నూల్, ఆత్మకూర్ జిల్లా నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో మైసమ్మ దేవతకు మొక్కలు తీర్చుకున్నారు. ఉండి ఆదాయం 90 వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ బుడుగు శ్రీనివాసులు,ఈవో రామశర్మ లు తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ప్రోటోకాల్ పాటించని అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ – ఊరుకొండ

వరి కొనుగోలు కేంద్రాన్ని ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం వద్ద చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడంలో మండల వ్యవసాయ అధికారిని దీప్తికి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం సరి కాదని.. వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మండల దీప్తిని వివరణ కోరగా నాకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు వెంకటయ్య, ఫరీద్, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, అయూబ్ పాషా, మాజీ సర్పంచులు వీరెడ్డి పర్వత్ రెడ్డి, కొమ్ము రాజు, మేకల శ్రీనివాసులు, ఆరిఫ్, అభిషేక్, లక్ష్మారెడ్డి, ఏఈఓ అరుణ, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల-నారాయణపేట
సోమవారం | నవంబర్ 18. 2024 | www.navatelangana.com

నేటి ప్రజావాణి రద్దు

- కలెక్టర్ బి ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నవంబర్ 17,18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జోగులాంబ గద్వాల్ జిల్లాలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్- 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి కలెక్టరేట్ కు వచ్చి అసౌకర్యానికి ఇబ్బంది పడకాకూడదని తెలిపారు.

గ్రంథాలయంలో కవి సమ్మేళనం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం గద్వాల గ్రంథాలయంలో జిల్లా చైర్మన్ నీలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. కవి సమ్మేళనంలో గ్రంథాలయ ప్రాముఖ్యత విశేషాలు, గద్వాల వైభవం, కవులు పద్య వచన, కవిత పాట రూపాలలో గానం చేశారు. కవులను శాలువాతో ఘన సత్కరించారు. ఈ సందర్భంగా వారణాసి నాగేశ్వర చారి చే రచించబడిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత గ్రంథాన్ని ఆవిష్కరించారు. చైర్మన్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ గద్వాల గ్రంథాలయంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని, భవిష్యత్తులో ఇలాంటి కవి సమ్మేళనాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కవులు కిషోర్ కుమార్, అనిమి రెడ్డి, రాజేష్, మనోజ్ దోత్రే, షరీఫ్, గోసాయి వేణు, కుమారి మహేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది శ్రీకాంత్, గోపాల్ పాల్గొన్నారు.

గ్రూప్ - 3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆదివారం గద్వాలలోని ఎస్‌వి ఎం డిగ్రీ, పీజీ కాలేజి, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ కేంద్రాల్లో గ్రూప్ -3 పరీక్ష నిర్వహణను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో తరగతి గదులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరైనారు, గైర్హాజరు ఆయన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్, ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష ప్రారంభానికి ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు. ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,789 అభ్యర్థులు పరీక్షకు(55.88%) మంది హాజరయ్యారని, 3781 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అయ్యారని తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ సైన్స్ అండ్ సొసైటీ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,785 అభ్యర్థులు పరీక్షకు(55.83) మంది హాజరయ్యారని 3,785 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. పరీక్షలను జిల్లా యంత్రాంగం పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.

నారాయణ పేట :జిల్లా కేంద్రంలోని గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంతమంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ మెర్సి వసంతను అడిగి తెలుసుకున్నారు. ఆ కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించి, అభ్యర్థులకు తాగునీటి వసతి కల్పించారా? లేదా అని అడిగారు. సీసీ కెమోరాలను ఏర్పాటు చేశారా? లేదా? చేస్తే ఎన్ని కెమోరాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని రవితేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం నమోదు గురించి ఆ కేంద్రం చీఫ్ సూపరిటెండెంట్ తో మాట్లాడారు. టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చివరగా జిల్లా కేంద్రానికి సమీపంలోని ద్వారక పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు ఒకేసారి వస్తాయా ? లేక వేర్వేరుగా వస్తాయా అని అక్కడి సీ ఎస్ ను అడిగారు. రెండు పెట్టెలలో ఒక దాంట్లో ప్రశ్నా పత్రాలు, మరో దాంట్లో ఓ ఎం ఆర్ సీట్లు వచ్చాయన్నారు. ఉదయం, మాధ్యాహ్నం జరిగే పరీక్షల ప్రశ్నాపత్రాలు వేరువేరుగా వస్తాయని, సాయంత్రం పరీక్ష ముగిసిన తర్వాత ఆ రెండిటిని వేరువేరు పెట్టెలలో భద్రపరిచి బందోబస్తు మధ్య తరలిస్తామని అక్కడి సి ఎస్ కలెక్టర్ కు తెలిపారు. పరీక్ష సమయంలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థుల ఫోన్లు, వాచ్‌లు ఎక్కడ పెడుతున్నారని ప్రశ్నించగా కేంద్రం బయట ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని, అక్కడే అభ్యర్థుల వస్తు సామాగ్రిని భద్రపరచినట్లు సిఎస్ తెలిపారు.

గ్రూప్ - 3 పరీక్షా కేంద్రాలను పరిశీలన

జిల్లా కలెక్టర్ శ్రీ సంతోష్, జిల్లా ఎస్పి టి శ్రీనివాస రావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రూప్ - 3 రాత పరీక్ష జరుగుతున్న కేంద్రాలను ఆదివారం జిల్లా ఎస్పీ బి ఎం సంతోష్, జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో గల ప్రాక్టిసింగ్ హై స్కూల్, ఎంవీ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షా జరుగుతున్న తీరు,అభ్యర్థుల హాజరు, తదితర వివరాలు పరీక్ష కేంద్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట డీఎస్పి సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలన

నవతెలంగాణ -నారాయణపేట

గ్రూప్ 3 రాత పరీక్ష కు సంభందించి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను ఎస్పి యోగేష్ గౌతమ్ ఆదివారం పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సూర్య లక్ష్మి డిగ్రీ కళాశాల, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, సోషల్ వెల్ఫేర్ కాలేజ్ లలో నిర్వహించిన పరీక్షా కేంద్రాలను ఎస్పీ సందర్శించి పోలీసు అధికారులకు, సిబ్బంది కి అందరు బాధ్యతగా పని చేయాలని పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూం కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పి తో పాటు డిఎస్పి ఎస్.లింగయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తది తరులు పాల్గొన్నారు.

సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

- రైతులపై మధ్యవర్తుల, కంపెనీల దోపిడిని అరికట్టాలి
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ఏర్పాటు చేయనున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ప్రకటించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో సీడ్ పత్తి రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్నటువంటి రైతులపై ఆర్గనైజర్ల,కంపెనీల దోపిడీని అరికట్టలన్నారు. గతంలో ఆర్గనైజర్లు జీ.వో.టి ఫలితాలకై కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లే వారని, సీడ్ సర్టిఫికేషన్ అధికారి పర్యవేక్షణలో మాత్రమే శాంపిల్ తీయాలన్నారు. వారి ఆధీనంలోనే విత్తనపత్తి ఉండాలని జీవోటి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పిదప కంపెనీలు మిగతా విత్తన పత్తి గింజలను తీసుకెళ్లాలన్నారు.అలాగే ఆర్గనైజర్లు జిన్నింగ్ పేరిట,ఇన్సూరెన్స్ పేరిట రైతులపై అధిక దోపిడి కి గురి చేస్తున్నారని సీసీఐ నార్మ్స్ ప్రకారం కాకుండా అధిక జిన్నింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. కేవలం డిలింటు సీడ్ కు మాత్రమే జిన్నింగ్ చార్జీలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. దూదిని రైతుల సమక్షంలోనే తూకం వేయాలని, పెరిగిన పెట్టుబడి ప్రకారం ప్యాకెట్ పై రేట్లు పెంచాలన్నారు. త్వరలో ఈ సమస్యల పరిష్కారానికై కార్యచరణ చేపడుతున్నట్లు అలాగే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యల పరిష్కారానికై వారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, శ్రీనివాస్ యాదవ్, లవన్న, విష్ణు రంగ స్వామి, చిన్న రాముడు, జమ్మన్న, ఆశన్న, బలిజరాజు, గుండన్న, ఉప్పరి కృష్ణ, రమేష్, నాగర్ దొడ్డి కృష్ణ, పాల్గొన్నారు.

పేట డిఎం హెచ్ ఓ కార్యాలయాన్ని పరిశీలన

- డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హైద్రాబాద్ డా. రవీంథర్ నాయక్

నవతెలంగాణ -నారాయణపేట

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హైద్రాబాద్ డా. రవీందర్ నాయక్ వైద్యాధికారి డా. ఎం. రాఘవేందర్‌రెడ్డి, డా.కిరిటి నారాయణపేట డిఎంహెచ్ ఓ కార్యాలయమును సందర్శించారు. డా. కే. సౌభాగ్యలక్ష్మి డిఎం హెచ్‌ఓతో జాతీయ కార్యక్రమాల ప్రగతిని తెలుసుకున్నారు. డిఎం హెచ్ ఓ కార్యాలయంలో డిఎం హెచ్ ఓ తో కలిసి ప్రోగాం అధికారుల యొక్క నివేదికలను పరిశీలించి, సమీక్షించారు. మంచి కితాబు ఇచ్చినట్లు డాక్టర్ డిఎం హెచ్ ఓ కే. సౌభాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది యొక్క క్యాడర్ గురించి తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. సాయిరాం గుప్త, డా. ఎం. రాఘవేందర్ రెడ్డి, గౌతం రెడ్డి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

21 జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

- అంబ భవాని జాతర రథోత్సవం

నవతెలంగాణ- గట్టు



గ్రామంలోశ్రీ మాత అంబ భవాని జాతర సందర్భంగా గట్టు మండల కేంద్రంలో జిల్లాస్థాయి మ్యాట్‌తో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఈనెల20న బుధవారం రాత్రి 10:00 గంటలకు అంబ భవాని జాతర రథోత్సవం గట్టు మండల కేంద్రంలో.21. నుండి 22 రెండు రోజులపాటు అంబ భవాని ఆలయం దగ్గర. ఉదయం 9:30 నిమిషాలకు గట్టు మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ అలేఖ్య శ్రీనాథ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున కబడ్డీ పోటీ క్రీడాకారులు ఆసక్తి ఉన్నవాళ్లు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోగలరని మనవి. మొదటి బహుమతి 20000/ రెండో బహుమతి 15000/ మూడో బహుమతి 10000/ఎంట్రీ ఫీజు: 500 రూపాయలు/ఆర్గనైజర్ నిర్వాహకుల. ఫోన్ నెంబర్లు..నాగరాజు 9398290025.చింతల నరసింహ 7569649583 బోయ దేవన్న: 9640221016శే చంద్రశేఖర్ : 9666997747 వారికి ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

ప్రైవేట్ ఆస్పత్రుల ఫీజుల దోపిడి అరికట్టాలి

- ప్రభుత్వాస్పత్రులను మెరుగు పరుచాలి
- సీ పై ఎల్ డిమాండ్

నవతెలంగాణ -నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో ప్రవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల ఫీజులు అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిస్థాయిలో మెరుగుపరచాలని పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్, ప్రతాప్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పి వైఎల్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల ఫీజులు అరికట్టాలని, ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచాలని ఉద్యమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం ప్రజల దగ్గర అనేక టెస్టుల పేరుతో ప్రజల దగ్గర ఫీజుల దోపిడి చేస్తున్నాయని అన్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ వైద్యాన్ని పూర్తిగా ప్రభుత్వ స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచాలని, ఆస్పత్రుల్లో పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల యోజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి అంజి, రాము, శీను, బాలకృష్ణ, మల్లేష్, మధు, శ్రీకాంత్ తదిరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల జీవన భృతి ఇవ్వాలి

- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.సలీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

నవతెలంగాణ- నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల జీవన భృతిని ఇవ్వాలనీ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.సలీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేషానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచలని డిమాండ్ చేశారు. లేనియెడల నవంబర్ 25న అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నవంబర్ 30న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు సలీం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీలు ఉండగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో గత కేసిఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి సహకారాలు వ్యవసాయ కూలీలకు చేయలేదన్నారు. వారి చమత్కార చలోక్తులు కూలీలను మోసం చేసే విధంగా ఉన్నాయన్నారు. పడి ఎన్నో కుటుంబాలు బ్రతుకుతున్నాయి రాష్ట్రంలో ప్రత్యేక ంగా వీరికి జీవన భృతి అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇల్లు పెన్షన్లు, రేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు అంచనాలు ప్రజలను వంచించే విధంగా ఉన్నా యన్నారు. ప్రజలు కార్మికులు కూలీలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హాజీ మలంగ్, జి. వెంకట్రాములు, అంబటి నరసింహులు, సహాయ కార్యదర్శి కనక రాయుడు, కే.మల్లేష్, వై.రాజు హనుమంతు పోలప్ప వెంకటయ్య నరసింహులు రామాంజనేయులు ప్రతినిధులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటేద్దు మృతి

- రూ.70 వేలు రూ పాయలు నష్టం
- రైతును ప్రభుత్వమే ఆదుకోవాలి



నవతెలంగాణ- క్రిష్ణా

మండలంలోని గుడె బల్లూర్ గ్రామ శివారులో విద్యుదాఘాతంతో దుక్కిటేద్దు ఎద్దు మృతిచెందింది ఆదివారం రైతు తెలిపారు. శనివారం సాయంత్రం గ్రామ శివారు లోని పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ దగ్గర ఎద్దు మేత మేస్తు ఒడగా ఎర్త్ వచ్చి అక్కడికక్కడే మృతిచెందని రైతు కొత్తపల్లి నాగప్ప తెలిపారు. దుక్కిటేద్దు మృతి చెందడంతో రూ.70 వేలు రూ పాయలు నష్టం వాటిలినట్లు తెలిపాడు, సంబంధిత అధికారులు నష్ట పరిహారం అందించి తనను ఆదు కోవాలని కోరారు.

ఓపెన్ టూఆల్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



నవతెలంగాణ -ధరూర్

ధరూర్ మండల పరిధిలోని చింతరేవుల గ్రామంలోని కోరకొండయ్య వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఓపెన్ టూ ఆల్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడలతో పాటు చదువులో కుడా రాణించాలని,క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం కలుగుతుందని, గత ప్రభుత్వంలో క్రీడా లకు సరైన ప్రోత్సాహం లేక క్రీడాకారులు నిరుత్సాహనికి గురైన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గద్వాల ప్రాంతాన్నికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, క్రీడలలో యువతకు ప్రోత్సహించే దిశగా నా వంతు కృషి ఉంటుందని సరితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ అమరావాయి కృష్ణారెడ్డి, డి.ఆర్.శ్రీధర్,సీసాలు వెంకట్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,కుర్వ శ్రీనివాసులు, అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, చిన్నపాడు ఆంజనేయులు, చింతరేవుల సురేష్, పెద్దొడ్డి రామకృష్ణ,ప్రహ్లాద్,గుడ్డెందొడ్డి నర్సింహులు, జంగిలప్ప, నల్లారెడ్డి, ఆంజనేయులు, కపట్రాల వెంకట్రా ములు, నాగేంద్ర,ఓబులోనిపల్లి పరుశరా ముడు, ఆంజనేయులు,ఈశ్వర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

గృహ ప్రవేశానికి గోంగళ్ళ రంజిత్ కుమార్..

నవతెలంగాణ -మల్దకల్

మండలంలోని దాసరిపల్లి గ్రామంలో ఇద్దాం రాముడు నూతన గృహప్రవేశానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి బాబు, లవన్న శ్రీనివాస్ యాదవ్, విష్ణు,రంగస్వామి,చిన్న రాముడు, సర్వేశ్,రమేష్, గోపాల్,బలిజ రాజు,గుండన్న,అమరేశ్, బీసన్న, బత్తలయ్య అశన్న,కేపీ రామకృష్ణ,సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.





వివాహం వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు హాజరు

నవతెలంగాణ- ధరూర్

గద్వాల నియోజకవర్గం లో గద్వాల టౌన్ , ధరూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలు లోని వివాహం వేడుకలో గద్వాల ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు

కార్యక్రమంలో నాయకులు అజయ్ , శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, పురుషోత్తం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వాసు రెడ్డి, పూడూరు శ్యామ్ రెడ్డి నరేందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భాస్కర్ గౌడ్ ధర్మ నాయుడు, లక్ష్మణ్, బజారి సంతోష్, చంటి, తిమ్మప్ప, నాగార్జున నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.